Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com | సంపుటి :2 | సంచిక: 77 | హైదరాబాద్ | 09 సోమవారం, డిసెంబర్ 2024 | పేజీలు: 8 | రూ.3/-



## ప్రతిపక్షాలు ప్రజాతీర్పును స్వాగతించాలి

మహారాష్ట్రలో అధికార మహాయుతి కూటమి గెలుపుపై ప్రతిపక్షాలు అనుమానాలు వ్యక్తం చేస్తుండటాన్ని ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే స్పందించారు. ఓడినప్పుడల్లా ఈవీఎంలను తప్పుపట్టడం వారికి అలవాటుగా మారిందని విమర్శించారు. మహారాష్ట్ర ప్రజలు ఇచ్చిన స్పష్టమైన మెజారిటీని ప్రతిపక్షాలు స్వాగతించాలని ఆయన సూచించారు.గడిచిన రెండేళ్ల మహాయుతి కూటమి పాలనలో ఎన్నో పనులు చేశామని, ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశామని ఏక్‌నాథ్ షిండే చెప్పారు. దాని ఫలితమే ఈ ఎన్నికల్లో తమ విజయమని అన్నారు. ఇటీవల మహారాష్ట్రతోపాటు జార?ండ్ అసెంబ్లీకి, వాయనాడ్ లోక్‌సభ స్థానానికి కూడా ఎన్నికలు జరిగాయని, అక్కడ వాళ్లే (ప్రతిపక్షాలు) గెలిచారని, కాబట్టి అక్కడ ఈవీఎంలు బాగున్నట్లని షిండే విమర్శించారు.లోక్‌సభ ఎన్నికల్లో తమకు 43.55 శాతం ఓట్లు రాగా, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమికి 43.71 శాతం ఓట్లు పోలయ్యాయని ఏక్‌నాథ్ షిండే చెప్పారు. కేవలం 0.16 శాతం ఓట్ల తేడావల్ల వాళ్లు 31 స్థానాల్లో గెలిస్తే.. తాము 17 స్థానాల్లో మాత్రమే గెలిచామని తెలిపారు. అప్పుడు వాళ్లు ఈవీఎంలపై ఎందుకు వ్యతిరేకత వ్యక్తం చేయలేదని ప్రశ్నించారు. ఈవీఎంల స్కామ్‌ను సాకుగా చూపి ఆదివారం ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ప్రమాణస్వీకారం చేయలేదని, కానీ ఇవాళ చేశారని, అంటే ఒకరోజులో ఈవీఎంల స్కామ్ ముగిసిపోయిందా..? అని ఆయన నిలదీశారు.

# 'మమతా బెనర్జీ సమర్థురాలు'..

## 'ఇండియా' బ్లాక్ లీడర్‌గా శరద్ పవార్ మద్దతు

ముంబై:తెలంగాణవీణ



ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' బ్లాక్‌కు నాయకత్వం వహిస్తానన్న పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ వ్యాఖ్యలపై నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ స్పందించారు. తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి సమర్థ నాయకురాలని ఆయన ప్రశంసించారు. శనివారం కొల్హాపూర్‌లో జరిగిన మీడియా సమావేశంలో శరద్ పవార్ మాట్లాడారు. ప్రతిపక్ష కూటమికి నాయకత్వం వహించే ఉద్దేశం, హక్కు మమతా బెనర్జీకి ఉన్నాయని చెప్పారు. 'దేశంలో సమర్థ నాయ కురాలు. కూటమికి నాయ కత్వం గురించి చెప్పే హక్కు ఆమెకు ఉంది. ఆమె పార్లమెంటుకు పంపిన ఎంపీలు కష్టపడి పని చేయడంతోపాటు అవగాహన కలిగి ఉన్నవారు' అని అన్నారు.కాగా, హర్యానా, జమ్ముకశ్మీర్, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర వైఫల్యాన్ని ఎదుర్కొంది. దీంతో ప్రతిపక్షాల 'ఇండియా' కూటమికి కాంగ్రెస్ నాయకత్వం వహించడంపై పలు ప్రాంతీయ పార్టీలు అసంతృప్తి వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో మమతా బెనర్జీ దీనిపై ఇటీవల స్పందించారు. 'ఇండియా' కూటమికి నాయకత్వం వహించడానికి సుముఖత వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా తన పాత్రను కొనసాగిస్తూనే ప్రతిపక్ష ఫ్రంట్‌ను నడిపే బాధ్యతను కూడా తాను నిర్వహించగలనని మీడియాతో అన్నారు.

## తెలంగాణ తల్లి కాదు.. 'హస్తం' గుర్తు తల్లి..! సీఎం రేవంత్ నిర్వాకం ఇదీ..!!



హైదరాబాద్

తెలంగాణవీణ

తెలంగాణ సంస్కృతి, అస్తిత్వంపై కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి దాడి చేసేందుకు సిద్ధమైంది. దాదాపు 60 ఏండ్ల పాటు తెలంగాణ ప్రాంతాన్ని నిలువెత్తునా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. మరోసారి తెలంగాణ సంస్కృతిని రూపుమాపేందుకు కుట్రలు చేస్తోంది. అందుకు నిలువెత్తు నిదర్శనం.. నేటి రేవంత్ సర్కార్ రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహమే. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహ రూపం మొత్తాన్ని మార్చేశారు. తెలంగాణ సంస్కృతికి ఎంతో నిదర్శనమైన బతుకమ్మను లేకుండా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రేవంత్ రెడ్డి సర్కార్ రూపొందించింది. దీంతో రేవంత్ సర్కార్‌పై తెలంగాణ మేధావి లోకం, కవులు, రచయితలు, కళాకారులు తీవ్ర స్థాయిలో నిప్పులు చెరుగుతున్నారు.బతుకమ్మ లేకుండా విగ్రహం తయారీ ఉద్దేశ్యమేంటి..? తెలంగాణ ఉద్యమంలో ఆడబిడ్డలను ఏకం చేసిన బతుకమ్మను లేకుండా ఎలా చేస్తారు..? తెలంగాణ సంస్కృతిలో ప్రధానమైనది బతుకమ్మ కాదా..? తెలంగాణ తల్లి విగ్రహం చేతులెత్తి మొక్కేలా ఉండాలా..? లేక ఓ సాధారణ ప్రతిమలా ఉండాలా..? దైవత్వం ఉట్టిపడే తెలంగాణ తల్లి విగ్రహానికి చేయి గుర్తు తల్లి విగ్రహం ప్రత్యామ్నాయమా..? రేవంత్‌కు సోయిలేకపోతే మంత్రులకు, నేతల కన్నా సోయి లేదా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మేధావులు ప్రశ్నిస్తున్నారు.తెలంగాణ తల్లి కాదు.. చేతి గుర్తు ప్రచారకర్తలా ఉందని మేధావులు, రచయితలు ధ్వజమెత్తుతున్నారు. గుండెల్లో లేని తెలంగాణ తనం గద్దెనెక్కితే వస్తదా.. అని మండిపడుతున్నారు. మరోసారి సీఎం రేవంత్ రెడ్డి తన అక్కసును బయటపెట్టుకున్నారని నిప్పులు చెరుగుతున్నారు. తెలంగాణ తల్లి అస్తిత్వాన్ని రూపు మార్చాలని సీఎం రేవంత్ రెడ్డి కుట్ర చేశారు. చేతి గుర్తు తల్లిగా విగ్రహ తయారీ చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యకర్తలా విగ్రహం ఉంది. దేవతారూపం లేకుండా కాంగ్రెస్ కార్యకర్తగా చేయి గుర్తు తల్లి.. పార్టీ రంగులు, అలంకరణలు, చేతి గుర్తును ప్రమోట్ చేసేలా డిజైన్ ఉందంటూ మేధావులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కేసీఆర్ అసెంబ్లీకి వస్తారో.. రారో..

# మీరే చూస్తారు



తెలంగాణవీణ

రేపటి నుంచి జరుగబోయే తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ వస్తారో.. రారో.. మీరే చూస్తారని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పార్టీ అధినేత కేసీఆర్ ఎర్రవెల్లిలోని వ్యవసాయక్షేత్రంలో సమావేశమయ్యారు. సమావేశానికి మండలి విపక్ష నేత మధుసూదనా చారి, కేటీఆర్, హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి సహా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలల్లో సమస్యలపై నివేదికను కేసీఆర్‌కు అందజేశారు. గురుకులాల బాట ద్వారా అధ్యయనం చేసిన తర్వాత నివేదికను కేసీఆర్‌కు అందజేసింది. నివేదికను ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం అందజేసింది. సోమవారం నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై కేసీఆర్ ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు.ఎర్రవల్లి ఫాంహౌస్ వద్ద కేసీఆర్‌ను తాజామాజీ సర్పంచులు మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ సర్పంచుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించాలని కేసీఆర్‌కు విజ్ఞప్తి చేశారు. రేపు ఛలో అసెంబ్లీకి పిలుపునిస్తున్నామని తెలిపారు. గతంలో రేవంత్ ఇచ్చిన హామీలు నెరవేర్చేలా చూడాలని కోరారు. సమావేశం అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రేపటి నుంచి అసెంబ్లీకి కేసీఆర్ వస్తారో.. రారో.. మీరే చూస్తారన్నారు. అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చ జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను అసెంబ్లీలో ఎండగడుతామన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల చట్టబద్ధత కోసం పోరాడుతామన్నారు. రెండు విడతల రైతుబంధు ఇవ్వాలని అసెంబ్లీలో పట్టుబడుతామని.. ప్రజాసమస్యలపై గళం విప్పుతామన్నారు.

## సిరియా అధ్యక్షుడు అసద్ దుర్మరణం.. విమానాన్ని కూల్చేసిన రెబల్స్..!



సిరియా అధ్యక్షుడు బషర్ అల్ అసద్ మరణించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఆయన తన కుటుంబంతో కలిసి ప్రయాణిస్తున్న విమానాన్ని తిరుగుబాటు దారులు కూల్చివేసినట్లు సమాచారం. అధ్యక్షుడు బషర్ అల్ అసద్ కుటుంబంతో కలిసి రాజధాని డమాస్కస్ నుంచి బయలుదేరిన కొంతసేపటి ఆ విమానం జాడ లేకుండా పోయింది. దాంతో రెబల్సే దాన్ని కూల్చివేసి ఉంటారని అనుమానాలు వ్యక్తమవు తున్నాయి.సిరియాలో ప్రభుత్వ, ప్రభుత్వ వ్యతిరేక తిరుగుబాటుదార్ల కారణంగా గత 15 ఏళ్ల నుంచి రణరంగాన్ని తలపిస్తున్నది. రెండు వైపుల నుంచి భారీ సంఖ్యలో జనం ప్రాణాలు కోల్పోయారు. ఒకరిపై ఒకరు బాంబు దాడులు చేసుకుంటుండటంతో పెద్ద సంఖ్యలో అమాయక ప్రజలు కూడా మరణించారు. దేశమంతా రావణకాష్టంలా మారింది. సిరియా రాజధాని డమాస్కస్‌పై రెబల్స్ పట్టుబిగించడంతో అధ్యక్షుడు అసద్ కుటుంబంతో సహా పారిపోయేందుకు ప్రయత్నించి ప్రమాదం బారిన పడినట్లు తెలుస్తున్నది.



## రాష్ట్రంలో దుర్భర పరిస్థితులపై శాసనసభలో

# ప్రభుత్వాన్ని నిలదీస్తాం

తెలంగాణలో దుర్భర పరిస్థితులు నెలకొన్నాయని.. ప్రజా సమస్యల పరిష్కారంపై అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆదివారం ఎర్రవెల్లిలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం నిర్వహించారు. అనంతరం కేటీఆర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తప్పకుండా ప్రభుత్వాన్ని నిలదీయాలని.. రాష్ట్రంలో ప్రజలు పడుతున్న ఇబ్బందుల విషయంలో బలంగా వాణిని వినిపించాలని కేసీఆర్ సూచించారని తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యంగా వ్యవసాయరంగంలో దుర్భర పరిస్థితులు ఉన్నాయన్నారు. ప్రభుత్వం తాను ఇచ్చిన హామీలు నెరవేర్చక, నిలబెట్టుకోకపోయిందన్నారు.అరకొరగా రుణమాఫీ చేసి.. రైతుభరోసా అనేది ఇంత వరకు లేకుండా చేసి.. కొనుగోలు కేంద్రాలు సరిగా నడపలేని పరిస్థితిపై, బోనస్ ఇవ్వకుండానే ఏదో చేసినట్లుగా నటిస్తూ.. ఇవాళ రైతులను దగా చేసి విజయోత్సవాల పేరిట మరొకసారి వారిని అవమానం పాలు చేస్తున్న వైనంపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతంలోని రైతులందరికీ బీఆర్ఎస్ తరపున మేం చెప్పేది ఒక్కటేనని.. మీ గొంతుగా శాసనసభలో, మండలిలో ప్రభుత్వాన్ని అన్ని విషయాల్లో నిలదీస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. రైతుబంధు, రుణమాఫీ, బోనస్‌తో పాటు రైతు కూలీలకు ఇచ్చిన హామీలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని మీకు హామీ ఇస్తున్నామన్నారు.

# విగ్రహం రూపంపై విమర్శలు

- తెలంగాణ తల్లి రూపం మార్పుపై తొలిసారిగా స్పందించిన కేసీఆర్
- డిసెంబరు 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్న కాంగ్రెస్ సర్కారు
- తెలంగాణ తల్లి విగ్రహం రూపం మార్పు అవివేకంతో కూడిన చర్య అన్న కేసీఆర్

తెలంగాణవీణ

కాంగ్రెస్ ప్రభుత్వం ఆవిష్కరించనున్న తెలంగాణ తల్లి రూపం మార్పు అంశం చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. దీనిపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తొలిసారిగా స్పందించారు. ఇవాళ ఎర్రవల్లి ఫాంహౌస్ లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశమైన కేసీఆర్... తెలంగాణ తల్లి విగ్రహం అంశంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ తల్లి విగ్రహం రూపం మార్పు అవివేకంతో కూడిన చర్య అని అన్నారు. ప్రజా సమస్యలు పట్టించుకోవాల్సిన ప్రభుత్వం... మూర?త్వంతో ఇలా విగ్రహం మార్పులు చేసుకుంటూ పోతే ఎలా? అని విమర్శించారు.అసెంబ్లీ, మండలి సమావేశాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ అంశాన్ని ప్రస్తావించాలని, తెలంగాణ తల్లి విగ్రహం నాడు ఉద్యమ సమయంలో రగిల్చిన స్ఫూర్తి గురించి వివరించాలని కేసీఆర్ సూచించారు.



# చర్లపల్లిలో ఘనంగా అయ్యప్ప పడిపూజ...

**తెలంగాణవీణ , కాప్రా :**

చర్లపల్లి రామాలయంలో అయ్యప్ప సేవా సమితి గురు స్వాములు రుద్రగోని వెంకటేశం గౌడ్,బొజ్జ నరసింహ ఆధ్వర్యంలో 33వ అయ్యప్ప మహా పడిపూజ కార్యాక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గురు స్వాములు నరేందర్, మురళీ కృష్ణలతోపాటు పూజా కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి విచ్చేశారు.అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేశారు. కార్యక్రమంలో నాయకులు రుద్రగోని రామచందర్ గౌడ్, నేమూరి మహేష్ గౌడ్,బి బాలయ్య జె సత్తి రెడ్డి, జె సంజీవరెడ్డి,శశికాంత్, బీరప్ప అనిల్,భాను తదితరులు పాల్గొన్నారు.



# షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ పై కాంగ్రెస్ అదిష్టానం చర్యలు తీసుకోవాలి..

## వెలమ వెల్ఫేర్ అసోసియేషన్ హైదరాబాద్ ఈస్ట్ అధ్యక్షులు ఎం.నవీన్ రావు

**తెలంగాణ వీణ, హైదరాబాద్...**



షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ పై కాంగ్రెస్ అదిష్టానం చర్యలు తీసుకోవాలని, పోలీస్ ఉన్నతాధికారులు ఆయన పై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని వెలమ వెల్ఫేర్ అసోసియేషన్ హైదరాబాద్ ఈస్ట్ అధ్యక్షులు, బిజేపీ రాష్ట్ర నాయకులు ఎం. నవీన్ రావు డిమాండ్ చేశారు. వెలమ సామాజిక వర్గంపై వివాదాస్పద వాఖ్యలు చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వ్యాఖ్యల పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెలమ వెల్ఫేర్ అసోసియేషన్ హైదరాబాద్ ఈస్ట్ ఆద్వర్యంలో నాచారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఎమ్మెల్యే శంకర్ వాఖ్యలను నిరసిస్తూ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొదట నాచారంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే శంకర్ తమ సామాజిక వర్గంపై అసభ్య పదజాలంతో దూశిస్తూ వెలమ కులస్తులను అంతుచూస్తానని బెదిరించడం ఆయన ఆహంకారానికి నిదర్శనం అన్నారు. ఆయనపై కాంగ్రెస్ అదిష్టానం చర్యలు తీసుకోవాలని, పోలీసు ఉన్నతాధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శంకర్ వాఖ్యల వల్ల మా మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. ఆయన వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయనపై విచారణ జరిపి చట్ట పర మైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండారం శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో బస్తి పర్యటన

**తెలంగాణ వీణ/నాచారం:**

నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండారం శ్రీకాంత్ గౌడ్ నాచారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నాచారం బాబా నగర్ బస్తీ లో పర్యటించారు.ఈ కార్యక్రమంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను సమగ్రంగా తెలుసుకోవడం, వారి అవసరాలను అర్థం చేసుకోవడం లక్ష్యంగా ముందుకు సాగారు.బస్తీ ప్రజల సమస్యల పరిష్కారంపై హామీ

స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలు, రహదారి సమస్యలు, విద్యుత్ సంబంధిత లోపాలు,పర్యావరణ శుభ్రతపై కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. సంబంధిత అధికారులతో చర్చించి వీటికి త్వరగా పరిష్కారం చూపించేందుకు కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జి.కృష్ణా రెడ్డి(నాచారం మహంకాళి ఆలయ చైర్మన్), బండారి రఘు,శ్రీనివాస్ రెడ్డి,ఏ.క్యూ. ఖాన్,క్రాంతి,రాకేష్,షాహిద్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్,జాఫర్ఉప్పల్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ,వి. శ్రీమంత్ గౌడ్,శ్రావణ్ గౌడ్,ఇమ్రాన్,బాలు యాదవి,చందు నాయక్,శంకర్ గౌడ్

చందు ,భరతమ్మ,రజియా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.ప్రజాపాలన కార్యక్రమం ప్రజల సమస్యలపై కాంగ్రెస్ పార్టీ నిబద్ధతను మరింత బలంగా చాటిచెప్పింది.



మొదటి పేజీ తరువాయి

### రాష్ట్రంలో దుర్భర పరిస్థితులపై శాసనసభలో

# ప్రభుత్వాన్ని నిలదీస్తాం

**గురుకులాల ఎదుకు నీరుగారిపోతున్నయ్..**

రాష్ట్రంలోని గురుకులాల్లో ఈ రోజు అధ్వాన్న పరిస్థితులు నెలకొన్నాయి. దాంతో రాష్ట్రవ్యాప్తంగా బలహీన వర్గాల పిల్లలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు కావొచ్చు. ఆ పిల్లలందరినీ ప్రభుత్వమే తల్లీ తండ్రి అయి వారి ఆలనపాలన చూసుకుంటుందని ఆ తల్లిదండ్రులు భావిస్తారు. ఈ రోజు హాస్టల్స్‌లో నెలకొన్న దుర్భరమైన పరిస్థితులను గురుకుల బాట ద్వారా బీఆర్ఎస్ విద్యార్థి విభాగం వెలుగులోకి తీసుకువచ్చింది. ఆర్ఎస్ ప్రవీణ్ నాయకత్వంలోని కమిటీ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌కు అధ్యయన రిపోర్టును సమర్పించింది.

గతంలో విద్యాశాఖ మంత్రిగా పని చేసిన సబితా ఇంద్రారెడ్డి, సంక్షేమశాఖ మంత్రిగా పని చేసిన జగదీశ్‌రెడ్డి వారంతా తమ ఆలోచనలు, ఆ నాటి పరిస్థితులు.. ఆ రోజుల్లో ఎంత బాగా నడిచింది.. ఈ రోజు గురుకులాలు ఎందుకు నీరుగారిపోతున్నయో వివరించారని కేటీఆర్ తెలిపారు. గురుకులాలు ఆనాడు ఎంత చక్కగా నడిచాయో.. ఏ రకంగా విస్తరించాయో అవన్నీ ప్రజల కండ్ల ముందే ఉన్నయ్. వాటిని సంస్కారవంతంగా నడిపేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కేసీఆర్ సూచించారన్నారు. తప్పకుండా అక్కడ నెలకొన్న పరిస్థితులను కళ్లకుకట్టినట్లు.. అవసరమైతే ఫొటోలు, ఆధారాలు, వివరాలతో సహా ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని కేసీఆర్ ఆదేశించారని.. తప్పకుండా మరో కార్యక్రమంగా తీసుకుంటామన్నారు.

**నిర్బంధకాండపై ప్రశ్నిస్తాం..**

రాష్ట్రంలో దౌర్జన్యకాండ జరుగుతుందని.. అది కొడంగల్ నియోజకవర్గం, సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్, ఇతర ప్రాంతాల్లో కావొచ్చని.. ఏ రకంగా ప్రభుత్వం ధౌర్జన్యంగా ఈ రోజు దళితులు, గిరిజనులపై దాడి చేస్తూ వారిని హింసిస్తుందని.. కేసులు పెట్టి భూములు లాక్కునే ప్రయత్నం చేస్తున్నదో తప్పకుండా ఈ విషయంలో ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. ఒకవైపు హైదరాబాద్ ఫార్మా సిటీ పేరిట 14వేల ఎకరాలు సేకరించి మీ చేతులో పెట్టిన తర్వాత.. హైకోర్టులోనేమో ఫార్మాసిటీ ఉంటదని చెప్పి.. మళ్లీ 20 ఫార్మా విలేజ్‌లకు తెరలేపుతున్నారని ప్రశ్న తప్పకుండా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామన్నారు. తప్పకుండా దళిత, గిరిజన, బలహీన వర్గాల రైతులు, సన్న, చిన్నకారు రైతులందరికి అండగా నిలబడి గట్టిగా మాట్లాడుతామన్నారు.

మా నాయకుడు పట్నం నరేందర్‌రెడ్డితో సహా 40 మంది రైతులు జైళ్లలో ఉన్నారని.. వారిని తక్షణమే విడుదల చేయాలని..భేషరతుగా క్షమాపణలు చెప్పి ఆ కేసులు ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని నిలదీస్తామని చెప్పారు. మా నాయకులు, శాసనసభలు, మండలి సభ్యులపై ఎక్కడికక్కడ వారి హక్కుల ఉల్లంఘన జరుగుతుందన్నారు. మా నాయకురాలు కోవ లక్ష్మి సొంత నియోజకవర్గంలో ఓ అమ్మాయి గురుకుల పాఠశాలలో చనిపోతే పరామర్శకు బయలుదేరితో వారిని హౌస్ అరెస్ట్ చేశారన్నారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిని మూడు నాలుగు సార్లు హౌస్ అరెస్ట్ చేశారని.. దళితుల కోసం దళితబంధుపై మాట్లాడిన పాపానికి హౌస్ అరెస్ట్ చేశారన్నారు. ఇలా ఎక్కడికక్కడ రాష్ట్రవ్యాప్తంగా నిర్బంధ కాండ జరుగుతుందని.. రాజ్యాంగ హక్కుల ఉల్లంఘనపై నిలదీస్తామని స్పష్టం చేశారు.

# కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ....

**తెలంగాణవీణ, జవహర్ నగర్**

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులకు ఆదివారం ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. కార్పొరేషన్ పరిధిలోని 89 మంది లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి , మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి తోటకూర వజ్రెష్ యాదవ్ ,మేయర్ శాంతి , డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ లతో కలిసి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ స్థానిక నేతలు పాల్గొన్నారు.



# చేగుంట మోడల్ స్కూల్లో -24 గ్రామీణ స్థాయి క్రీడోత్సవాలు స్పోర్ట్స్ గేమ్స్ టోర్నమెంట్ ను ప్రారంభించిన నాగరాజు, ఎంపీడీఓ చిన్నారెడ్డి,

**తెలంగాణ వీణ, చేగుంట,డిసెంబర్ 8**

మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రము లోని మోడల్ స్కూల్ మైదానంలో %జవీ జఖా% -24 గ్రామీణ స్థాయి క్రీడోత్సవాలు స్పోర్ట్స్ గేమ్స్ టోర్నమెంట్ ను ప్రారంభించిన నాగరాజు సార్ చేగుంట ఎంపీడీవో చిన్న రెడ్డి ఈ కార్యక్రమంలో ,చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ మాజీ %వీఫ్రా% మాసుల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాసాయిపేట శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ మొజామిల్, %ాదీజ% సెల్ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్, దుబ్బాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ అంకన్నగారి సాయి కుమార్ గౌడ్,యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్,మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మద్దూరి రాజు, కోచ్ కరణం గణేష్,చేగుంట %జూా% నగేష్, పిటి లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు,




# ఘనంగా బొడ్రాయి, పోచమ్మ బోనాలు..

**తెలంగాణవీణ డిసెంబర్ 8 ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండలం అనంతారం గ్రామంలో,భూ లక్ష్మి,మహాలక్ష్మి,"బొడ్రాయి"ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా గ్రామంలో పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలను నెత్తిన పెట్టుకుని డప్పు చప్పుళ్లతో,శివసత్తుల పూనకాలతో పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకుని బోనాలు చెల్లించి మొక్కులు చెల్లించుకున్నారు.అదేవిధంగా బోనాలతో డప్పు వాయిద్యాల మధ్య మహిళలు బొడ్రాయికి ప్రదక్షిణలు నిర్వహించారు.తమ పిల్లాపాపలను,పాడి పశువులను చల్లగా చూడాలని గ్రామ దేవతలను వేడుకున్నారు.

# పెద్ద చర్లపల్లి చౌరస్తాలో ఘనంగా అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ప్రతిష్ట పనులు ప్రారంభం...

**తెలంగాణవీణ, కాప్రా**

కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్ పరిధిలోని పెద్ద చర్లపల్లి చౌరస్తాలో చర్లపల్లి మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ప్రతిష్ట పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు సంక్షేమ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ వచ్చే అంబేద్కర్ జయంతి వరకు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాల పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, అంబేద్కర్, బాబు జగ్జీవన్ రాంల ఆశయ సాధన కోసం అన్ని వర్గాల వారు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సంక్షేమ సంఘం ప్రతినిధులు కడియాల జనార్ధన్, కడియాల యాదగిరి, కొమ్ము నర్సింగరావు, దప్పు గిరిబాబు, కొమ్ము రమేష్, కడియాల కుమార్, కడియాల నగేష్, కొమ్ము సురేష్, కడియాల సురేష్, పి. శ్రీనివాస్, భరత్ రాజ్ నందకిషోర్ గణేష్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



# కాప్రాలో ఘనంగా ప్రజా పాలన విజయోత్సవాలు...

**తెలంగాణవీణ, కాప్రా**

కాప్రా సర్కిల్ నిర్మల్ నగర్ లో ప్రజా పాలన, ప్రజా విజయోత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి.మాజీ కౌన్సిలర్ రాజేందర్ ఆధ్వర్యంలో జరిగిన ప్రజా పాలన విజయోత్సవాలకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఏడాది కాలంలో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను గురించి పరమేశ్వర్ రెడ్డి వివరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ,మాజీ కౌన్సిలర్ రాజేందర్ ,కాప్రా డివిజన్ అధ్యక్షుడు నాగశేషు,మేడ్చల్ మల్కాజిగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్ ,గుణ శేఖర్ ,ధర్మేందర్ మల్లా రెడ్డి, శ్రీధర్,రాజు, శ్రీ కాంత్ ,శ్రీహరి, సంతోష్ చారీ, సతీష్ యాదవ్,జగదీష్, శ్రీకాంత్,సంతోష్, మనోజ్,జీవన్, ప్రశాంత్, ఇమ్రాన్,చంద్, ప్రదీప్ లు పాల్గొన్నారు.





# చర్లపల్లి డివిజన్ లో ప్రజా పాలన ఉత్సవాలు...

**తెలంగాణవీణ , కాప్రా**

ప్రజా పాలన ఉత్సవాల్లో భాగంగా ట్రాఫిక్ నియంత్రణ కోసం ఎంపిక చేసిన ట్రాన్స్ జెండర్స్ కు ఎన్ రోల్మెంట్ పత్రాలను అందించిన సీఎం రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలుపుతూ పలువురు ట్రాన్స్ జెండర్స్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ని మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సంధర్బంగా తమను కూడా గుర్తించి ప్రభుత్వ సేవలకు వినియోగించుకోవడం ఎంతో హర్షించదదగ్గ విషయమని కాంగ్రెస్ ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ట్రాన్స్ జెండర్స్ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించబడతాయని కార్పొరేటర్ తెలుపుతూ ట్రాన్స్ జెండర్స్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభు గౌడ్, బత్తుల శ్రీకాంత్, ఆనంద్ రాజ్ గౌడ్, గోపాల్ యాదవ్, క్రాంతి, పాండు ముదిరాజ్, వెంకట్ గౌడ్, గిరి గౌడ్, లింగం నాయక్, రాజు గౌడ్, భానుచందర్, వెంకట్ రెడ్డి బొడిగే శివ గౌడ్,లక్ష్మయ్య,సమ్మయ్య, భువనగిరి శివ గౌడ్, భాను, కరీం, ముత్యాలు, శీను, నజీర్, నర్సి రెడ్డి, రమ, నవనీత రెడ్డి, సంధ్య,వర లక్ష్మి, నిర్మలు పాల్గొన్నారు.



తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండారం శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో

# బస్తి పర్యటన

**తెలంగాణ వీణ/నాచారం:**

నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండారం శ్రీకాంత్ గౌడ్  నాచారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నాచారం బాబా నగర్ బస్తీ లో పర్యటించారు.ఈ కార్యక్రమంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను సమగ్రంగా తెలుసుకోవడం, వారి అవసరాలను అర్థం చేసుకోవడం లక్ష్యంగా ముందుకు సాగారు.బస్తీ ప్రజల సమస్యల పరిష్కారంపై హామీ స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలు, రహదారి సమస్యలు, విద్యుత్ సంబంధిత లోపాలు,పర్యావరణ శుభ్రతపై కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. సంబంధిత అధికారులతో చర్చించి వీటికి త్వరగా పరిష్కారం చూపించేందుకు కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జి.కృష్ణా రెడ్డి(నాచారం మహంకాళి ఆలయ చైర్మన్), బండారి రఘు,శ్రీనివాస్ రెడ్డి,ఏ.క్యూ. ఖాన్,క్రాంతి,రాకేష్,షాహిద్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్,జాఫర్ఉప్పల్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ,వి. శ్రీమంత్ గౌడ్,శ్రావణ్ గౌడ్,ఇమ్రాన్,బాలు యాదవి,చందు నాయక్,శంకర్ గౌడ్చందు ,భరతమ్మ,రజియా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.ప్రజాపాలన కార్యక్రమం ప్రజల సమస్యలపై కాంగ్రెస్ పార్టీ నిబద్ధతను మరింత బలంగా చాటిచెప్పింది.





# శాంతినగర్ లో ఘనంగా అయ్యప్ప పడిపూజ

**తెలంగాణ వీణ, హైదరాబాద్**

శాంతినగర్ లో నాగయ్య గురుస్వామి, హరిగురు స్వామి నివాసంలో అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. హరిహర సుతుడు అయ్యప్ప స్వామికి భక్తిశ్రద్ధలతో శాస్త్ర యుక్తంగా పూజలు నిర్వహించారు. నేత్రపర్వంగా జరిగిన అయ్యప్ప స్వామీ మహా పడిపూజలో అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అయ్యప్ప స్వామి అభిషేకం, పడిపూజను కన్నుల పండుగగా వీక్షించారు. అయ్యప్ప నామస్మరణతో ఆ ప్రాంతమంతా మారుమ్రోగింది. స్వాములు, భజన బృందం పాడిన పాటలు ఆలరించాయి. ఈ పూజలో గురు స్వాములు గణేష్ యాదవ్, ఎల్ఎల్ బి శ్రీనివాస్, లక్ష్మణ్, ప్రదీప్, రాజు, శ్రీను, సిద్ధు, సంతోష్, విజయ్, సందీప్, సంజయ్ గద స్వామి, కన్నె స్వాములు రుషి, సుమన్, సాయి తోపాటు పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు, బంధుమిత్రులు పాల్గొన్నారు..



# వాజ్పేయినగర్ ఆర్ యు బి పనులు త్వరగా ప్రారంభించాలి

## ఎమ్మెల్యేకి విన్నతి బినేరేడ్మెట్ కాలనీ వాసులు

**తెలంగాణ వీణ, మల్కాజ్గిరి..**

మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీష్ గౌడ్ ఆద్వర్యం లో శ్రీ వీరాంజనేయ దేవాలయము కేశవ నగర్ కాలని సంక్షేమ సంఘం సభ్యులు ఆదివారం బోయినపల్లి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని కలిసి త్వరగా వాజపేయి నగర్ అండర్ గ్రౌండ్ ఆర్ యు బి నిర్మించాలని, గతంలో చాలా మంది ఎమ్మెల్యేలు కేవలం మాటలకే పరిమితమయ్యారని, మర్రి రాజశేఖర్ రెడ్డి ఎన్నికైన మొదటి రోజు నుండే రైల్వే అండర్ బ్రిడ్జీల నిర్మాణం కోసం నిరంతరం ఆరాటపడుతూ రైల్వే అధికారులను ఒప్పించారని, అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వ ఆర్.%�ad%బి , బల్దియా ,రెవెన్యూ శాఖల నుండి కావలసిన అన్ని అనుమతులను పొందారని, ఇక నేరేడేమెట్ రైల్వే స్టేషన్ ( వాజపేయి నగర్) వద్ద ఆర్.యు.బి. ప్రారంభం త్వరలోనే జరుగుతుందని , నిర్మాణ పనులకు తమ సహకారం ఉంటుందని కేశవ నగర్ కాలనీ సభ్యులు అన్నారు.ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ...ప్రజల ఆశీర్వాదంతో ఆర్.యు.బి.పనులు త్వరలోనే ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమవంతు భాద్యతగా సహకరించాలని, కొంతమందికి ఆర్.యు. బి. నిర్మాణం అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారని, ఎలాంటి ప్రభుద్దులకు ప్రజలే బుద్ధి చెప్పాలని అన్నారు, రైల్వే అధికారులు బల్దియా అధికారులు రెవెన్యూ విభాగాల అధికారుల సహకరించారని. ప్రజాక్షేత్రంలో మంచి పనులు చేసినోడే నాయకుడని, అభివృద్ధి పనులను చెడగొడితే చరిత్ర హీనులుగా మిగిలిపోతారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలోఈశ్వర్ గౌడ్,గంగాధర్ గౌడ్, సర్వేశ్ యాదవ్, ఈశ్వర్ గౌడ్,అంజయ్య ముదిరాజ్, తుపాకుల జనార్దన్,బ్రహ్మ చారి, రాజు యాదవ్, నవీన్ తదితరులున్నారు.



# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

## అధ్యక్షుడు గా దుర్గపు క్రిష్ణ గౌడ్

**తెలంగాణ వీణ/నాచారం:**

సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ సంఘం  నూతన అధ్యక్షుడిగా దుర్గపు క్రిష్ణ గౌడ్,కమిటీ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు.గౌడ సంఘం పెద్దలు ఆదివారం రోజున ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో మొదట గా సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ సంఘం అధ్యక్షుడిగా దుర్గపు క్రిష్ణ గౌడ్ ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం తన సహచర కమిటీ ఉపాధ్యక్షులు లోడే బాలరాజు గౌడ్ ,జనరల్ సెక్రెటరీ బొడిగే మల్లేష్ గౌడ్,కోశాధికారిగా పుదారి రాజు గౌడ్,మిగతా కమిటీ సభ్యుల అందరితో ప్రమాణస్వీకారం చెప్పియ్యడం జరిగింది.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దలు,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... నా మీద నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు గౌడ సంఘం సభ్యులకు ప్రతి ఒక్కరికి కృష్ణ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. గౌడ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ వారి అభివృద్ధి కోసం పాటుపడతామని అన్నారు.






# దుర్గా నగర్ లో ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన

**తెలంగాణ వీణ, హైదరాబాద్...**

మల్లాపూర్ డివిజన్ పరిధిలోని దుర్గా నగర్ ప్రభుత్వ స్కూల్లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. బద్రి విశాల్ పన్నాలాల్ పిత్తి ట్రస్ట్ మరియు అగర్వాల్ సేవాదళ్ సహకారంతో యాదవుల సేవా సంఘం ఆధ్వర్యంలో మల్లాపూర్ డివిజన్ పరిధిలోని దుర్గా నగర్ కాలనీలో జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల లో ఉచిత మెగా మెడికల్ హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.మెగా హెల్త్ క్యాంప్ లో కిమ్స్ హాస్పిటల్, సన్ షైన్ హాస్పిటల్, శ్రీ భగవాన్ మహావీర్ వికలాంగ్ సహాయత సమితి పాల్గొన్నాయి.ఈ క్యాంపులో ఉచిత మందులతో సాధారణ ఆరోగ్య పరీక్షలు,దంత పరీక్షలు,ఫిజియోథెరపీ చెకప్లు,కార్డియాలజీ,ఈఎన్ టి,బోన్ డెన్సిటీ,ల్యాబ్ పరీక్షలు,కంటి పరీక్షలు

లాంటి అన్ని పరీక్షలు ఉచితంగా చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు శ్రీకాంత్ యాదవ్, శరత్ యాదవ్, మహేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, అరుణ్ యాదవ్, స్థానిక నాయకులు పొన్నాల మహేందర్, జెర్రిపోతుల విజయ భాస్కర్, పైళ్ల ప్రవీణ్ కుమార్, చినింగల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు





# వేదోచ్చారణ మధ్య ఘనంగా పూర్ణాహుతితో ముగిసిన అల్ఫోర్స్ శ్రీ శత చండీ మహాయాగం

**కరీంనగర్ తెలంగాణవీణ**

అమ్మవారిని పూజించడం పూర్వజన్మ సుకృతమని మరియు అమ్మవారిని కొలిచిన వారికి తలచిన వారికి అన్ని రకాలుగా శుభఫలాలు సిద్ధిస్తాయని తద్వారా వారు అష్టైశ్వర్యాలు పొందుతారని ప్రముఖ ఆధ్యాత్మిక గురువు సద్గురు శ్రీ విశ్వయోగి శ్రీ విశ్వం జి మహారాజ్ అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తో కలిసి స్థానిక కొత్తపల్లి లోని స్థానిక ఇ-టెక్నో స్కూల్ ప్రాంగణంలో గత మూడు రోజులుగా వైభవంగా నిర్వహిస్తున్నటువంటి చండీయాగం సమప్త మహోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరై పూర్ణాహుతి కార్యక్రమానికి విచ్చేసి భక్తుల ఉద్దేశించి మాట్లాడారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులకు అన్ని రకాలుగా వరాలు ఇచ్చేటటువంటి తల్లి చండీమాత అని మరియు సమాజంలో శాంతియుత వాతావరణం కల్పించేది చండీమాత అని గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరూ భక్తపార్వస్యాన్ని పెంపొందించుకోవాలని సామరస్యాన్ని పాటిస్తూ ప్రేమ ఆప్యాయతను పెంపొందించుకొని అమ్మవారిని కొలవాలని వారు ఉపదేశించారు. నేటి సమాజంలో సమయ భావం వలన చాలామంది ఆధ్యాత్మిక చింతనను కోల్పోతున్నారని ఇది చాలా విచారకరమని తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ సమయాన్ని కేటాయించుకొని వారి జీవితంలో అపూర్వఘట్టాలను పయనించాలంటే అమ్మవారిని కొలవాల్సిందేనని వారు ఘంటాపదంగా చెప్పారు అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో విద్యావేత్త నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం చాలా హర్షించదగ్గ విషయమని విద్యారంగంలో రాణిస్తున్నటువంటి వారికి ఆ చండీమాత యొక్క కృపా కటాక్షములు వారికి, వారి పరివారానికి , వారి సంస్థల్లో పనిచేస్తున్నటువంటి సిబ్బందికి ఎల్లప్పుడు కూడా అధికంగా సిద్ధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారని వారు చెప్పారు.

కరీంనగర్ జిల్లా ఎన్నో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కేంద్రమని మరియు ఆధ్యాత్మిక చింతన పెంపొందించినటువంటి ఒక దిక్సూచి అని వారు కొనియాడారు ఇటువంటి కేంద్రంలో చాలా వైభవోపేతంగా మూడు రోజులుగా రుత్వికుల వేద గోశ మధ్య కార్యక్రమాన్ని సాంప్రదాయంగా ఆచారాన్ని పాటిస్తూ నిర్వహించడం చాలా గొప్ప విషయమని వారిని అభినందిస్తూ ప్రతి ఒక్కరు కూడా చండీమాతను ఆరాధించడం ఒక గొప్ప సాంప్రదాయంగా మలచుకొని అమ్మవారి కృపా కటాక్షములు పొందాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి సంధానకర్తగా నిలిచినటువంటి విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అల్ఫోర్స్ లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అమ్మవారి ఫలితమే అని అమ్మవారి ఇచ్చినటువంటి వరంగా భావిస్తున్నానని చెప్పారు. అమ్మవారిని కొలవడం అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో చాలా గొప్ప విషయమని మా పరివారమే కాకుండా విద్యనభ్యసిస్తున్నటువంటి విద్యార్థుల్లో సైతం ఆధ్యాత్మిక భావనను పెంపొందిస్తూ వారిని ఆధ్యాత్మికత వైపు పయనించటట్టుగా కృషి చేస్తున్నామని చెప్పారు. విద్యా రంగంలో విజయాలు సాధించాలంటే ఎంపిక చేసుకున్నటువంటి రంగంలో సైతం విజయాన్ని సాధించాలంటే తప్పనిసరిగా అమ్మవారి దయ అవసరం అని గుర్తు చేస్తూ అమ్మవారిని ప్రతి సంవత్సరం ప్రతిరోజు చాలా గొప్పగా ఆరాధిస్తున్నామని వారు గుర్తు చేశారు

ఈ కార్యక్రమాల నిర్వహణకు మమ్మల్ని వెన్నంటూ ఉండి ప్రోత్సహిస్తున్నటువంటి బ్రహ్మ వేదశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర శర్మ కి ప్రత్యేకంగా అభినందించారు . చాలా విశేషంగా





దేదిప్యమానంగా శోభయమానంగా వివిధ ద్రవ్యాలతో పుష్పాలతో చాలా గొప్పగా నిర్వహించినటువంటి చండీమాత మహాయాగానికి విచ్చేసినటువంటి ప్రతి ఒక్కరికి మరియు కార్యక్రమాన్ని జయప్రదం చేసినటువంటి ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వకంగా శుభాభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నగర పుర ప్రముఖులు మరి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు కార్యక్రమంలో భాగంగా అతిథులకు మహోన్నతంగా సన్మానం నిర్వహించి వారి ఆశీర్వచనాలు విచ్చేసిన వారందరికీ అందజేశారు

# సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ కు గుర్తింపు

**సుల్తానాబాద్,పెద్దపల్లి జిల్లా డిసెంబర్-08 తెలంగాణవీణ**

వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ మూడు వందల మూడు ఏరియాకు అనుబంధంగా సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ ను గుర్తిస్తూ సర్టిఫికెట్ అందజేశారు. ఏరియా కోఆర్డినేటర్ అన్నమనేని సుధాకర్ రావు అధ్యక్షతన ఆదివారం కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో జరిగిన జిల్లా సమావేశానికి ముఖ్యఅతిథిగా గవర్నర్ పచ్చిమట్ల ఎల్లా గౌడ్ పాల్గొని నూతనంగా ఎన్నికైన వాకర్స్ అసోసియేషన్లకు సర్టిఫికెట్లను ప్రధానం చేస్తూ గుర్తించారు. సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బైరగోని రవీందర్ ప్రధాన కార్యదర్శిగా మంద శ్రీనివాస్ వైస్ ప్రెసిడెంట్ చొప్పరి సుమన్ తో పాటు పలువురు సభ్యులతో కూడిన నూతన అసోసియేషన్ ఏర్పడింది. ఏకగ్రీవంగా ఎన్నికైన సుల్తానాబాద్ అసోసియేషన్ కు ప్రత్యేకంగా గుర్తింపు ఇవ్వడంతో నేటి నుంచి ఈ సంఘం పూర్తి బాధ్యతలో పలు సామాజిక సేవలతో పాటు, నడవండి, నడిపించండి, అందరికీ ఆరోగ్యం అనే నినాదంతో అందరి సహకారంతో ముందుకు పోతామని అధ్యక్షుడు బైరగోని రవీందర్ కార్యదర్శి మంద శ్రీనివాసులు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ శ్రీనివాస్, భారతి, బుర్ర జగదీశ్వర్ గౌడ్, గొట్టిముక్కుల రవీందర్ రెడ్డి, గుడిపాటి రమణారెడ్డి, చాడ రవీందర్ రెడ్డి, పెంచాలా కిషన్, దాసరి అశోక్, గంగా తిరుపతి, వెంకటరెడ్డి, పెగడ పరశురామ్, ఎల్లె రాజు తదితరులు ఉన్నారు..





# నవోదయ స్కూల్ ను అశ్వాపురం మండలం లోనే ఏర్పాటు చేయాలి

## - మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి

**తెలంగాణవీణ:పినపాక నియోజకవర్గ ఇంచార్జ్.**



అశ్వాపురం :నవోదయ స్కూల్ కొరకు గత తెలంగాణ ప్రభుత్వం కాలంలో మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు గారి చొరవ తో ఏజెన్సీ ప్రాంతానికి ప్రభుత్వ భూమి వున్న అశ్వాపురం మండలం లో ప్రభుత్వ భూమి 30 ఎకరములు ను అప్పటి కలెక్టర్ నవోదయ స్కూల్ కు కేటాయించి కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది.అలాగే నవోదయ స్కూల్ ప్రదేశానికి 1,50 కోట్ల తో బి టి రోడ్డు శాంక్షన్ చేసి టెండర్లు కూడా అయిపోయినాయి.కావున ఈ నవోదయ స్కూల్ ను వేరే మండలానికి తరలించడానికి వీళ్ళేదు.అలాగే గత ప్రభుత్వం లో సీతారామ పంప్ హౌస్ దగ్గర ప్రభుత్వ భూమి 50ఎకరాలలో పాల్ టెక్నిక్ కాలేజీ కి స్థలం కేటాయిస్తే ఆ కాలేజీ ని కృష్ణసాగర్ కు తరలించారు.గత ప్రభుత్వం లో అశ్వాపురం మండలానికి నవోదయ,పాల్ టెక్నిక్ విద్యా సంస్థలు ఏర్పాటు చేయడానికి ముందుకు వస్తే ఈ ప్రభుత్వం లో ఆ సంస్థలు వేరే మండలానికి తరలి వెళ్లడం మండల ప్రజల దురదృష్టకరం..ఆ సంస్థలు అశ్వాపురం మండలం లోనే నెలకొల్పాలని కోరుతున్నాము.




# నియోజకవర్గ బీసీలు అంతా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెంటే

## దుర్భాషలాడితే తాటతీస్తాం

## ఒక బీసీ ఎమ్మెల్యే పై మీకు ఎందుకంత అక్కసు

## తెలంగాణలో ఇంకా వెలమల పెత్తనం అవసరమా

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను దుర్భాషలాడిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేసి కేసు నమోదు చేయాలి

## ఎలికట్ట కంటెస్టెడ్ ఎంపీటీసీ అభినవ్

**తెలంగాణవీణ షాద్ నగర్, డిసెంబర్ 9:**



బడుగు బలహీన వర్గాల జాతికి చెందిన ఒక ఎమ్మెల్యేను, 10 సంవత్సరాల రాజరిక కుటుంబ పోకడలతో బడుగు బలహీన వర్గాలను అణగదొక్కి, వారిని ఏ రకంగా ఎదగనీయకుండా, కులవృత్తులుగా గొర్లు బర్లు, చేప పిల్లలు ముష్టిగా వేసి మీ కులాలు ఇంతే అని, బడుగు బలహీన వర్గాల ప్రజలు అంతకు తప్పితే దేనికి పనికిరారు అనే ఉద్దేశంతో దౌర్జన్యపు, నియంతృత్వ దుష్ట పరిపాలన చేసిన కల్వకుంట్ల కుటుంబాన్ని, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విమర్శిస్తే, అగ్రవర్ణ కుల అహంకారంతో వెలమలు, వీర్లపల్లి శంకర్ను ఫోన్లలో నానా దుర్భాషలాడడం, ఆయన ఆ వ్యాఖ్యలు ఉపసంహరించుకున్నప్పటికీ, తమకు అనుకూలంగా ఉన్న పత్రికలలో ఆయనపై విపరీత ధోరణి ప్రదర్శించడం ఎంతవరకు సమంజసం అంటూ ఎలికట్ట కంటెస్టెడ్ ఎంపీటీసీ అభినవ్ ప్రశ్నిస్తున్నారు. బలుగు బలహీన వర్గాలను పూర్తిగా అనగదొక్కాలని వెలమల దుస్సాంప్రదాయాన్ని తరిమి కొట్టాల్సిన సమయం ఆసన్నమైందని, ఇలాగే బడుగు బలహీన వర్గాలపై మీ పెత్తంధారి వ్యవస్థ చూపిస్తే పూర్తిగా తరిమికొడతామని హెచ్చరించారు. మా బడుగు బలహీన వర్గాల ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ను దుర్భాషలాడితే తాటతీస్తామంటూ, మా ప్రియతమ ఎమ్మెల్యేను ఫోన్లో తిట్టిన వ్యక్తిని అరెస్టు చేసి వాడిపై కేసు నమోదు చేయాలని ఈ సందర్భంగా పోలీసులను కోరారు.

# ఇస్నాపూర్ లో ఆరోమా రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న :

## - తాజా మాజీ ఉపసర్పంచ్ శోభ కృష్ణారెడ్డి

**పటాన్చెరు: డిసెంబర్ 8, తెలంగాణవీణ:**

ఇస్నాపూర్ 100 ఫీట్ రోడ్ సమీపంలో నూతనంగా ప్రారంభించిన 'అరోమా రెస్టారెంట్ ' ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఇస్నాపూర్ తాజా మాజీ ఉప సర్పంచ్ శోభ కృష్ణ రెడ్డి, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదిరులు పాల్గొన్నారు.




# ఆర్థిక సహాయం అందజేత

**తెలంగాణవీణవలిగొండ మండలం డిసెంబర్ 08**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోని పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన కళ్లెం పెద్ద రాములు గౌడ్ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులకు ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు , ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ కంఠమహేశ్వర స్వామి బోనాలు

**తెలంగాణవీణవలిగొండ మండలం డిసెంబర్ 08**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని రెడ్ల రేపాక గ్రామంలో ఆదివారం రోజున గౌడన్నల కులదైవమైన శ్రీ కంఠమహేశ్వర స్వామికి బోనాలు పండుగ ఘనంగా నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు జువ్వగాని స్వామి గౌడ్ ,మార్క సత్యనారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ మాదా లావణ్య శంకర్ గౌడ్, జువ్వగాని సుమన్ గౌడ్, బంధారపు అనిల్ గౌడ్, గౌడ్ అన్నలు పాల్గొన్నారు.



# భారత దేశ అభివృద్ధి, రక్షణే బిజెపి లక్ష్యం

## కోమల్ల ఆంజనేయులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

**తెలంగాణవీణడిసెంబర్ 8 ఇల్లంతకుంట**


ఇల్లంతకుంట మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆదివారం రోజు ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ కోమల్ల అంజనీయులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశాన్ని శక్తివంతమైన, సౌభాగ్యకరమైన దేశంగా తీర్చిదిద్దడం, భారతదేశపు ఘనమైన ప్రాచీన సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పడం, దేశాన్ని అభివృద్ధిపథంలోకి పయనింపజేయడం, ప్రపంచంలో భారతదేశాన్ని శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్ది ప్రపంచశాంతి, అంతర్జాతీయ న్యాయంలో భారత పాత్రను పెంచడం దేశాన్ని విశ్వగురు స్థానం నిలుపడం పార్టీ లక్ష్యం అని తెలిపారు రాజ్యాంగములో ఉన్న కొన్ని విశాలమైన ఆశయాలు. దేశాన్ని శక్తివంతమైన ప్రజాస్వామిక రాజ్యంగా తీర్చిదిద్ది పౌరులందరికీ కుల, మత, లింగ భేదాలు లేకుండా రాజకీయ, ఆర్థిక, సాంఘిక న్యాయాన్ని, స్వేచ్ఛను కల్పించడం పార్టీ ఆశయాలుగా పెట్టుకుంది అన్నారు పార్టీ ఆశయాలు నెరవేర్చేది కార్యకర్తలు సంకల్పం మే అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల కన్వీనర్ దేశెట్టి శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు నాగసముద్రాల సంతోష్, మ్యాకల మల్లేశం, కొలనూర్ ముత్తాక్కా, బత్తిని స్వామి, భూమల్ల అనిల్, చిమ్మన గొట్టు శ్రీను ,బత్తిని సాయి గౌడ్, కట్కూర్ తిరుపతి, అమ్ముల అశోక్,కమలాకర్ రావు, కోలా సంతోష్ గౌడ్, పొన్నం కృష్ణ, గైని శ్రీనివాస్, లోకోజ్ చంద్రం తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ వీణ
నిజం నిర్భం తెలుద్దాం..
జనరల్
NEWS
09 సోమవారం, డిసెంబర్ 2024

# ఉచిత వైద్య శిబిరం

**తెలంగాణవీణవలిగొండ మండలం డిసెంబర్ 08**


యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని దుప్పల్లి గ్రామంలో మత్స్యాద్రిహాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం ప్రారంభించారు. వృద్ధులు, చిన్నారులకు డాక్టర్ సాయికిరణ్ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ సుధాకర్, నరసింహ చారి, జి ఎన్ ఎం దివ్య తదితరులు పాల్గొన్నారు




# చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన

**తెలంగాణవీణఆలేరు మండలం డిసెంబర్ 8**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో వైయస్సార్ ఫంక్షన్ హాల్లో చేనేత జౌళి శాఖ జిల్లా వారి ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం ఆదివారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా సహాయ సంచాలకులు మహమ్మద్ కామిల్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ఒక సంవత్సర కాలంలో చేనేత కార్మికుల సంక్షేమ గురించి అమలు చేసిన నేత అన్నకు చేయూత ఏదన్న బీమా పథకాల గురించి వివరించారు ఆలేరు నియోజకవర్గంలో 1870 నేత కార్మికులకు 16.19 కోట్లను నేతన్న భీమా పథకం కింద 1. 20 కోట్లను సంవత్సరకాలంలో అందజేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘాల అధ్యక్షులు ఆఫీస్ సిబంధి, చేనేత కార్మికులు పాల్గొన్నారు



# 6 గ్యారెంటీ లు 66 మోసాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ

## ప్రజలను నిండా ముంచిందని విమర్శించిన జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి

**తెలంగాణవీణ డిసెంబర్ 8 కల్వకుర్తి**

రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తాం అని హామీ ఇచ్చి నిండా ముంచిన ప్రభుత్వం ఆడబిడ్డల తులం బంగారం లక్ష రూపాయలు నగదు ఆశ చూపి ఆగం చేసిన రేవంత్ రెడ్డి. మహిళలు 2500. రూపాయలు నిరుద్యోగులకు 4000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తానని మాట తప్పిన కాంగ్రెస్ పార్టీ పేద రైతుల భూములు దేవాలయం భూములు అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకుని కోట్ల రూపాయలు సంపాదిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బిజెపి పార్టీ నాయకులను కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్నరని తెలిపారు ఇకనైనా ఎమ్మెల్యే లో మార్పు రాకుంటే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు

6 గ్యారెంటీ లు 66 మోసాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలను నిండా ముంచిందని జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి విమర్శించారు. వాళ్ళు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను మభ్యపెట్టడానికి ఆడుతున్న ఆట ప్రజా పరిపాలన దినోత్సవాలు అని దుయ్యబట్టారు ఈ కార్యక్రమంలో రాంభూపాల్ రెడ్డి దుర్గాప్రసాద్ నరసింహ బాబీ దేవ్ నరేష్ వివిధ మండలాల బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# పేదల సంక్షేమానికి కాంగ్రెస్ పెద్దపీట – ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

## ఐదు కోట్ల 74 లక్షల తో జకినాలపల్లి తుర్క చెరువుకు శంకుస్థాపన

## పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ఉర్కొండ డిసెంబర్ 08 (తెలంగాణవీణ)**

ఊర్కొండ మండలంలోని జకినాలపల్లిలో తుర్కచెరువుపై 5 కోట్ల 74 లక్షలతో నిర్మిస్తున్న ఆయకట్ట నిర్మాణానికి 12 లక్షలతో వేస్తున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎలక్షన్లో ఇచ్చిన మాట ప్రకారం జకినాలపల్లి గ్రామంలోని తుర్కచెరువుకి 5 కోట్ల 74 లక్షలతో ఆయకట్ట నిర్మాణానికి నిధులు మంజూరు చేయించానని అన్నారు. అలాగే సీసీ రోడ్డు పనులకు 17.8 లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. అలాగే గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు త్వరలోనే 20 లక్షల నిధులు మంజూరు చేసి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఆదివారం రోజు ఊర్కొండ మండలంలో ముచ్చర్లపల్లిలో సీసీ రోడ్డు పనులకు 54.3 లక్షలు, రాచాలపల్లిలో %దీు% రోడ్డు పనులకు 2 కోట్లు, గుండ్లగుంటపల్లిలో అంగన్వాడి భవన నిర్మాణానికి 12 లక్షలు, ఇప్పపాడ్ లో సీసీ రోడ్డు పనులకు 17.8 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశామన్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత కరెంటు మండలంలోని లబ్ధిదారులకు జూన్ నుండి నవంబర్ వరకు 4732 మంది మొత్తంగా 39 లక్షలు బిల్లును ప్రభుత్వం చెల్లించిందని చెప్పారు. జడ్చర్ల నియోజకవర్గంలో జూన్ నుంచి నవంబర్ వరకు 200 ఉచిత యూనిట్ల కరెంటు ఇప్పటివరకు 54,328 మంది లబ్ధిదారుల మొత్తంగా 8.65 కోట్ల బిల్లును ప్రభుత్వం చెల్లించిందని గుర్తు చేశారు. రైతు రుణమాఫీ జడ్చర్ల నియోజకవర్గంలోని 31,544 మందికి మొత్తంగా 259 కోట్ల రుణమాఫీ జరిగిందన్నారు. గత ప్రభుత్వ పాలనలో మాజీ ఎమ్మెల్యే మొత్తంగా రోడ్ల నిమిత్తం పదేళ్లలో 93 కోట్లు తీసుకొస్తే, నేను మొదటి సంవత్సరంలోనే 153 కోట్లు తీసుకొచ్చానని తెలిపారు. ఈ విధంగా మొదటి సంవత్సరంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని అన్నారు.

**నూతన అంబులెన్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే:**

మండలం లో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన నూతన అంబులెన్స్ ను ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పూజ చేసి ప్రారంభించారు. నూతనంగా ఏర్పాటైన మండలంలో ప్రజల అవసరాల దృశ్య ఉచిత అంబులెన్స్ ను మండల ప్రజలు వినియోగించుకోవాలని సందర్భంగా తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు వెంకటయ్యగౌడ్, పిఎసిఎస్ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి, మాజీ సర్పంచులు పర్వత్ రెడ్డి, అనిల్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, వనజ బాలస్వామి, శ్రీనునాయక్, మాజీ ఎంపిటిసి బంగారమ్మ శంకర్,పార్టి సీనియర్ నాయకులు తిరుపతి రెడ్డి, అయూబ్ పాషా, ధర్మేందర్ రెడ్డి,వీరస్వామి, సమీ, రమేష్ నాయక్, ఆదినారాయణ,





మల్లేశ్,వహీద్,రవీందర్ గౌడ్,మాజీ ఉపసర్పంచ్ లు కృష్ణారెడ్డి, చంద్రయ్య, గుండ్లపల్లి వెంకటయ్య,రమేష్ గౌడ్, ఇరిగేషన్ అధికారులు, ఎంపీడీవో, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# 23వ వార్డులో స్వర్గీయ కొమిరెడ్డి జ్యోతక్క సంస్మరణ సభ

**మెట్ పల్లి**

**తెలంగాణవీణ(డిసెంబర్08)**

మెట్పల్లి పట్టణ అభివృద్ధికి మూల స్తంభాలైన మాజీ శాసనసభ్యులు కొమిరెడ్డి రాములు, జ్యోతక్క దంపతులిరువురుని అనతి కాలంలోనే కోల్పోవడం జీర్ణించుకోలేకపోతున్నామని పట్టణంలోని 23వ వార్డు ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ మేరకు పట్టణ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల హనుమాన్ల యాదవ్, ఎండి రైసోద్దీన్ ల ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన మాజీ శాసనసభ్యురాలు స్వర్గీయ కొమిరెడ్డి జ్యోతక్క సంస్మరణ సభ లో పలువురు మాట్లాడుతూ.. వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ వారి జ్ఞాపకాలను స్మరించుకున్నారు. అన్ని రంగాలలో వెనుకబడిన బడుగు, బలహీన వర్గాలను చైతన్యపరిచి రాజకీయ, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలలో ప్రోత్సహిస్తూ.. అభివృద్ధికి బాటలు వేశారని అన్నారు. పార్టీలకతీతంగా కోరుట్ల నియోజకవర్గంలో రాజకీయంగా ఎదిగిన ఎందరో తమ రాజకీయ గురువులు కొమిరెడ్డి రాములు జ్యోతక్కలనే సంబోధిస్తుంటారని పేర్కొన్నారు. మెట్పల్లి ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి ఈ ప్రాంత ప్రజలతో వ్యక్తిగత అనుబంధం ఉన్న కొమిరెడ్డి రాములు, జ్యోతక్కలను అనతి కాలంలోనే కోల్పోవడం తమ దురదృష్టకరమంటూ వార్డు ప్రజలు భావోద్వేగానికి గురయ్యారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, నాయకులు గుంటుక విష్ణు, మానుకల గంగాధర్,బత్తుల లక్ష్మణ్,కౌన్సిలర్ యామ రాజయ్య తదితరులు జ్యోతక్క రాములు చేసిన





సేవలను,కొనియాడుతూ.. వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఈ సభకు విచ్చేసిన కొమిరెడ్డి కరంచంద్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తన తల్లి జ్యోతి దేవితో ఈ వార్డును సందర్శించినప్పుడు ప్రజలకు తమ కుటుంబంతో ఉన్న వ్యక్తిగత అనుబంధాన్ని దగ్గరగా చూశానని అలాగే తమ తల్లి జ్యోతక్క మహిళా హక్కుల కోసం 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని పోరాడిన విధానాన్ని అక్కడి వార్డు ప్రజలతో పంచుకున్నారు. అనంతరం ఈ సమావేశానికి విచ్చేసిన 300 మంది మహిళలకు కొమిరెడ్డి కరంచంద్,విజయ్ ఆజాద్ లు తమ చేతుల మీదుగా హాట్ బాక్సులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ నాయకులు లక్ష్మణ్, కాజా అజీమ్, వంగ వేణు, భాస్కర్, రిజ్వాన్,వసీం,తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ నాయకుల యాడ్స్ నిర్లక్ష్యం:

## విలేకరుల కృషిని అవమానపరుస్తున్న తీరు

**తెలంగాణవీణడిసెంబర్ 8 కల్వకుర్తి**

మీడియా లేకపోతే, మీరు ఉన్న మాటే ప్రజలకు ఎలా తెలుస్తుంది డిసెంబర్ రాగానే ప్రతి విలేకరి తన సంస్థకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో రాజకీయ నాయకుల కార్యాలయాల చుట్టూ తిరుగుతుంటాడు. సంస్థకు ఆర్థిక స్థిరత్వం తెచ్చేందుకు వారు చేసే ఈ కృషిని, రాజకీయ నాయకులు తమ నిర్లక్ష్య ధోరణితో అవమానపరుస్తున్నారు.

లితమ ప్రచారానికి ఫ్రీ సేవలు సంవత్సరమంతా, జర్నలిస్టులు రాజకీయ నాయకుల కార్యక్రమాలను పెద్ద ఎత్తున ప్రచారం చేస్తారు. అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపనలు, ప్రభుత్వ ప్రాజెక్టులు వీటన్నింటినీ మీడియా ఎత్తిపొడుస్తుంది. కానీ డిసెంబర్ నెలలో యాడ్స్ కోసం అడిగితే, నాయకులు తమ స్వార్థమే ముందు పెట్టుకుని జర్నలిస్టుల్ని 'రేపు రా, మాపురా' అంటూ తిప్పడం మాత్రమే చేస్తారు.

**నిర్లక్ష్యపు ధోరణి:**

రాజకీయ నాయకులు పత్రికా స్వేచ్ఛను ఉపయోగించుకోవడంలో మాత్రం ముందుంటారు. కానీ, విలేకరుల నిస్వార్థ కృషికి గౌరవం ఇవ్వడం, సంస్థల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడంలో సహకరించడం పట్ల పూర్తిగా నిర్లక్ష్యం చూపిస్తున్నారు. మేం సపోర్ట్ చేస్తాం అంటూ మాటలు చెబుతూ ఆచరణలో మాత్రం తీరుతెన్నులు చూపడం లేదు.

**యాడ్స్ కోసం విలేకరుల ఆరాటం:**

ప్రతి విలేకరి డిసెంబర్ రాగానే యాడ్స్ కోసం తన ఆత్మగౌరవాన్ని పణంగా పెట్టి నాయకుల కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న వైనం చూస్తుంటే, రాజకీయ నాయకుల తీరుపై కోపం కట్టలు తెంచుతుంది. సంస్థలకు న్యాయం

# కాంగ్రెస్ పార్టీ నుండి బీ ఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

**పెద్ద అడిశర్లపల్లి డిసెంబర్ 08 తెలంగాణవీణ**

ఉమ్మడి పి.ఏ.పల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితానర్సింహ, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఎర్ర యాదగిరి తోపాటు 60మంది కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో చేరిక

– బిఅర్ఎస్ తిరిగి అధికారంలోకి రావాడం ఖాయం – కాంగ్రెస్ ఏడాది పాలనలో తెలంగాణలో సబ్బండవర్గాలు ఆందోళన బాట పట్టాయి స్వరాష్ట్రం ఏర్పడిన అనంతరం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో పదేండ్ల పాటు అభివృద్ధి మార్గంలో పరుగులు తీసిన తెలంగాణ..

## నేడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వల్ల సంక్షోభంలో కూరుకుపోయింది.

–నిరుద్యోగులు, రైతులు, విద్యార్థులు, ఆఖరికి పోలీసులు కూడా రోడ్డెక్కారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు.

ప్రజాపాలన అంటూ ఎన్నికల్లో ఊదరగొట్టిన హస్తం పార్టీ నేతలు తెలంగాణలో సమస్యలను చెప్పుకునేందుకు కూడా అవకాశం లేకుండా చేశారు.

–ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఎప్పుడో అటకెక్కించిన ప్రభుత్వ పెద్దలు బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన సంక్షేమ పథకాలకూ తిలోదకాలిచ్చారు.

–నమ్మించి నట్టేట ముంచిన సర్కారుపై ప్రజల్లో అడుగడుగునా ఆగ్రహావేశాలు పెల్లుబికాయి. –ఏడాది పొడవునా రాష్ట్రమంతా వివిధ వర్గాల ధర్నాలు, నిరసనలతో హోరెత్తింది. ప్రభుత్వ నిర్లక్ష్యంపై మండిపడింది. –ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

బిఅర్ఎస్ తిరిగి అధికారంలోకి రావాడం ఖాయం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.ఆదివారం దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఉమ్మడి పి.ఏ.పల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితానర్సింహ, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఎర్ర యాదగిరి తోపాటు 60మంది కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......కాంగ్రెస్ ఏడాది పాలనలో తెలంగాణలో సబ్బండవర్గాలు ఆందోళన బాట పట్టాయి అని ఆయన అన్నారు.స్వరాష్ట్రం ఏర్పడిన అనంతరం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో పదేండ్ల పాటు అభివృద్ధి మార్గంలో పరుగులు తీసిన తెలంగాణ అని అన్నారు.నేడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వల్ల సంక్షోభంలో కూరుకుపోయింది అని తెలిపారు.నిరుద్యోగులు, రైతులు, విద్యార్థులు, ఆఖరికి పోలీసులు కూడా రోడ్డెక్కారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు అని అన్నారు.ప్రజాపాలన అంటూ ఎన్నికల్లో ఊదరగొట్టిన హస్తం పార్టీ నేతలు తెలంగాణలో సమస్యలను చెప్పుకునేందుకు కూడా అవకాశం లేకుండా చేశారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఎప్పుడో అటకెక్కించిన ప్రభుత్వ పెద్దలు బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన సంక్షేమ పథకాలకూ తిలోదకాలిచ్చారు అని అన్నారు.నమ్మించి నట్టేట ముంచిన సర్కారుపై ప్రజల్లో అడుగడుగునా ఆగ్రహావేశాలు పెల్లుబికాయి అని తెలిపారు.ఏడాది పొడవునా రాష్ట్రమంతా వివిధ వర్గాల ధర్నాలు, నిరసనలతో హోరెత్తింది. ప్రభుత్వ నిర్లక్ష్యంపై మండిపడింది.పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా అని అన్నారు.స్థానిక ఎన్నికలలో సత్తాచాటాలి అని పిలుపునిచ్చారు.ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం అయింది అని తెలిపారు.పది నెలల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు రోడ్ల మీదకు వచ్చి నిరసనలు తెలిపే పరిస్థితి వచ్చింది అని ఆయన



అన్నారు బడికి పోయే పిల్లల నుండి పింఛన్లు అందుకునే అవ్వా తాతల దాకా రోడ్లు ఎక్కారంటే ఆ ఘనత రేవంత్ రెడ్డిదే అని తెలిపారు.కేసీఆర్ గారు బతుకమ్మ పండుగ వేల చీరెలు ఇచ్చిండు. కేసీఆర్ కిట్లు, న్యూట్రీషన్ కిట్లు ఇచ్చిండు, చెరువుల్లో చేపలు వేసిండు. గొర్రెలు ఇచ్చిండు

కేసీఆర్ ప్రభుత్వం పోయాక అన్నీ పోయాయి అని అన్నారు. నేడు 10వేలు, రేపయితే 15వేల రైతు భరోసా అన్నరు.మహిళలకు 2500 అన్నడు. ప్రతి మహిళకు 25వేల బాకీ పడ్డడు అని తెలిపారు.బతుకమ్మ చీరెలు అన్నడు, 500 ఇస్తడు అన్నడు ఎగ్గొట్టిండు అని అన్నారు. వృద్ధులకు 4వేల పింఛన్ ఇస్తా అని మాట తప్పిండు ఇచ్చే రెండు వేల పింఛన్ కూడా రెండు నెలలు ఎగ్గొట్టిండు అని గుర్తు చేశారు.పింఛన్లు దగా రైతులకు బోనస్ దగా,రుణమాఫీ దగా,తులం బంగారం దగా,విద్యార్థులకు జాబ్స్ దగా,మహిళలకు 2500 దగా, అన్నీ దగా ఎనుముల రేవంత్ రెడ్డి కాదు, ఎగవేతల రెడ్డిచీఫ్ మినిస్టర్ కాదు, చీటింగ్ మ్యాన్అన్ని పంటలకు బోనస్ అని మోసం చేసిండు అని ఆయన తెలిపారు.ఓట్ల ముందు డిసెంబర్ 9 తారీఖు రుణమాఫీ అన్నడు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఆగస్టు 15నాటికి పూర్తి చేస్తా అన్నడు అని గుర్తు చేశారు.దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఆయన అన్నారు.రుణమాఫీ డిసెంబర్ 9, 2024 వరకు చేస్తానని ఇప్పుడు అంటున్నారు, అది కూడా 3లక్షల మందికే అట ఈ రుణమాఫీ పైసలన్నా పడ్డయి అంటే బీఆర్ఎస్ పార్టీ నిలదీయడం వల్లనే అని ఆయన గుర్తు చేశారు.లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అనేది పెద్ద మోసం నిరుద్యోగ యువత పై అరాచకం చేస్తున్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులకు రాజ్యంగా ఫలాలు దక్కకూడదా రాహుల్ గాంధీ చేతిలో రాజ్యాంగం పట్టుకొని తిరుగుతాడు, రేవంత్ మాత్రం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నడు రాహుల్ గాంధీ ఎక్కడున్నావు, ఆరు గ్యారెంటీల బాధ్యత నాది అని చెప్పిన సోనియా గాంధీ ఎక్కడున్నారు. అధికారం వచ్చాక పత్తా లేకుండా పోయారు.కాంగ్రెస్ వికృత వైఖరి పట్ల గ్రామ గ్రామాన చర్చలు పెట్టాలి. ప్రజలు, రైతులు, యువత అందరికి అర్థమయ్యేలా వివరించాలి అని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెల్లుగురి వల్లపు రెడ్డి, రెటినేని ముత్యాపు రావు, మునగాల అంజి రెడ్డి, మద సుధాకర్ గౌడ్,రాయనబోయిన శ్రీను,కర్నాటి రవి కుమార్,బొడ్డుపల్లి కృష్ణ,వడ్త్యా బాలు,తదితరులు ఉన్నారు.

పార్టీలో చేరిన వారు శ్రీను, రవి,నాగరాజు,వంశీ,సైదులు, రమేష్, యాదయ్య,ప్రసాద్,ముత్తయ్య, రమేష్,నరేష్, అంజి,నరహరి,శివ,శ్రీనాథ్,యాదయ్య,రమేష్,సైదులు, వెంకటయ్య, తదితరులు ఉన్నారు.

# ఆత్మరక్షణ కు కుంగ్ ఫూ కరాటే చాలా అవసరం.

## – మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేమ్ చంద్.

**లక్షెట్టిపేట్, డిసెంబర్ 08 :( తెలంగాణవీణ):**

ఆత్మరక్షణ కు కుంగ్ ఫూ కరాటే చాలా అవసరం అవుతుంది అని మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేమ్ చంద్ అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ లోని గురునానక్ ఫంక్షన్ హాల్ లో డ్రాగన్ స్వార్డ్ కుంగ్ ఫూ ఫోర్త్ మీట్ స్టేట్ లెవెల్ కరాటే ఛాంపియన్ షిప్ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేమ్ చంద్ హాజరై ప్రారంభించారు, ఈ సందర్భంగా కరాటే మాస్టర్ ఆర్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...... పేదవాడికి అందుబాటులో ఉన్న ఆర్ట్ అంటే కుంగ్ ఫు కరాటే అని ప్రతి ఒక్క విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలకు కుంగ్ ఫూ నేర్పించాలని అన్నారు. ముఖ్యంగా నేటి యుగంలో మహిళలపై జరుగుతున్నటువంటి దాడుల నుండి తమను తామూ కపడుకోవడానికి కుంగ్ ఫూ ఆర్ట్ చాలా ఉపయోగాపడుతుంది అని అన్నారు. పిలల కు భోజన సహాయం చేసినందుకు స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్సాగర్ రావు ధన్యవాదములు తెలిపారు, పోటీలు లో సుమారు 700 మాంది విద్యార్థులు 100 కుంగ్ ఫూ మాస్టర్లు పాల్గొన్నారని తెలిపారు. జిల్లా నలు మూలాల నుండి విద్యార్థులు రావడం చాలా ఆనందంగా ఉంది అని ప్రభుత్వము కూడా ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు కూడా కుంగ్ ఫూ పై అవగాహన కల్పిస్తూ ఈ విద్యను ప్రతి విద్యార్థికి అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, మండల అధ్యక్షులు పింగళి రమేష్ దండేపల్లి మాజీ ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్, దండేపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కల వెంకటేశ్వర్లు,కౌన్సిలర్ సురేష్ నాయక్,రంజిత్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.





# జాతీయ గాంధీ గ్రామీణ సంస్థల విజ్ఞాన సదస్సు పోస్టర్ ను ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి చే ఆవిష్కరణ

డిసెంబర్ 22న గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ సంస్థ లు సంయుక్తంగా యాదగిరిగుట్ట లోని రెడ్ల సంక్షేమ సంఘం భవన్లో నిర్వహించ తలపెట్టిన జాతీయ గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు పోస్టర్ను భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి లాంఛనంగా ఆవిష్కరించారు

ఆదివారం నాడు ఎంపీ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ సంస్థల కార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి విజ్ఞాన సదస్సు కన్వీనర్ పడమటి పావని సంస్థల నేతలు కే గోపాల్ అరదీప్ రెడ్డి చైతన్య రెడ్డి సతీష్ నేత తదితర సమక్షంలో ఆవిష్కరనలో పాల్గొనగా గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సులో ఈ సందర్భంగా దేశంలోని సేంద్రియ వ్యవసాయం ద్వారా కృషి చేస్తున్న రైతులకు పుడమిపుత్ర అవార్డులు వ్యవసాయ అనుబంధ అధికారులకు శాస్త్రవేత్తలకు వైద్యులకు జర్నలిస్టులకు కిసాన్ సేవా రత్న అవార్డులతో సత్కరించనున్నట్లు సంస్థ కార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా ఎంపీ. కిరణ్ కుమార్ రెడ్డికి వివరించారు సదస్సులో భాగంగా వ్యవసాయ అనుబంధ మరియు గాంధీ తత్వ సంబంధించిన 100 స్టాళ్ళ ను ఏర్పాటు చేస్తున్నట్లుగా ఎంపీకి డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి వివరించారు చరఖా ప్రదర్శన 500 గాంధీ విగ్రహాల సామూహిక సామూహిక ప్రదర్శన అదేవిధంగా గ్రామ నిర్మాతలు ఉత్పత్తుల ప్రదర్శన పురాతన ఆధునిక వ్యవసాయ



పనిముట్ల ప్రదర్శన మల్కం బ్ యోగ ఎద్దుగానుగా ప్రదర్శనలు గాంధీ ఫోటో గ్యాలరీలు గాంధీ క్యాలెండర్ ఆవిష్కరణలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు.

GS9 TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రచురింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

# ఇందిరమ్మ కమిటీలకు అవగాహన సదస్సు

**ఇబ్రహీంపట్నం, 08 డిసెంబర్ తెలంగాణవీణ**

రంగారెడ్డి జిల్లా, యాచారం మండల కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటి సభ్యులు నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ డైరెక్టర్, పార్టి మండల అధ్యక్షులు మస్కు నర్సిహ్మ పాల్గొని మాట్లాడుతూ. రేపటి నుంచి గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల కోసం గ్రామ పంచాయితీ అధికారులు వెళ్లే సమయంలో ఇందిరమ్మ కమిటి సభ్యులు, గ్రామశాఖ అధ్యక్షులు కలిసి దగ్గరుండి చూసుకోవాలని కోరారు. పార్టీలకు అతీతంగా నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు అందెల చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్, ఎస్సి సేల్ మండల అధ్యక్షులు చిన్నోళ్ళ మల్లేశ్, బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి నీలం వెంకటేష్, మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ అధ్యక్షులు ,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ కి ఎంపిక పట్ల హర్షం

**తెలంగాణవీణడిసెంబర్ 8 ఇల్లంతకుంట**


జిల్లా స్థాయి సైన్స్ ఫేయిర్, ఇన్స్ స్పైర్ విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన కేరళ మోడల్ హై స్కూల్ విద్యార్థుల నమూనా లు నామినేట్ కాగా సైన్స్ ఫేర్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని ఆర్లిన్ ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థిని ప్రదర్శించిన పరిశ్రమ వ్యర్థల ఉద్గారణల శుభ్రత ప్రాజెక్టు రాష్ట్ర స్థాయికి ఎంపిక కాగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చేతుల మీదిగా అవార్డు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థిని, విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించేలా ప్రోత్సహిస్తే ఎన్నో అద్భుతాలు సృష్టిస్తారని వారు తెలిపారు. విద్యార్థులలో ఉన్న సాంకేతిక సృజనాత్మక తను వెలికి తీసేలా విద్యార్థులను ప్రోత్సహించిన గైడ్ ఉపాధ్యాయులు బాలకృష్ణ, మహేందర్, బిన్సీ, నరేష్ రెడ్డి లను అభినందించారు.



# సిగ్నల్ లో అంతరాయం గంటల తరబడి ఉప్పల్ ట్రాక్ లో రైళ్ళ నిలిపివేత

**తెలంగాణవీణకమలాపూర్**

హనుమకొండ జిల్లా ఉప్పల్ రైల్వే గేటు సమీపంలో సిగ్నల్ లో అంతరాయం ఏర్పడడంతో గంటల తరబడి రైళ్లు ట్రాక్ పై నిలిపివేశారు. దాదాపు రెండు గంటల సమయం వరకు రైల్వే గేట్ వద్ద చాలా వాహనాలు ఆగడం జరిగింది. ఉప్పల్ వద్ద ఉన్నటువంటి రైల్వే ఓవర్ బ్రిడ్జ్ ఇంకా పూర్తి కాకపోవడంతో ఇలా సిగ్నల్స్ సమస్యలు ఉన్నప్పుడు ఇక్కడ వాహనాలు ఆగల్సిన పరిస్థితి వస్తుంది. ఈ రైల్వే గేట్ వద్ద ప్రయాణికులకు గత కొన్ని సంవత్సరాలుగా ఇబ్బందులు కలుగుతున్న అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం.





# రజాకర్లను, ఆంధ్ర వాదులను తరిమికొట్టిన తెలంగాణ గడ్డ రా ఇది

**తిట్టడం కాదు తరిమికొట్టే రోజులు దగ్గరున్నాయి**

**రాష్ట్రాన్ని దోచుకున్నది, పేదలను నాశనం చేసింది, ప్రజలను ఆగం పట్టించింది మీ వెలమలు కాదా**

**హరీష్ రావు, కేటీఆర్ లు పోలీసులను తిట్టలేదా?**

**కేసీఆర్ మాట భాష యాస తీరు మీకు తెలియదా?**

**బడుగు బలహీన వర్గాల నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన మా ఎమ్మెల్యే పై మీకెందుకు అంత అక్కసు**

**కేసిఆర్ కుటుంబం రాష్ట్ర ప్రజలందరి కాళ్లు మొక్కి క్షమాపణలు చెప్పాలని డిమాండ్**

**ఖబర్దార్ వీర్లపల్లి శంకర్ వెంట మొత్తం బీసీ సేన ఉంది**

**తెలంగాణవీణ షాద్ నగర్, డిసెంబర్ 9:**

ఖబర్దార్ వీర్లపల్లి శంకర్ వెంట మొత్తం బీసీ సేన ఉంది, ఆయనను తిడితే ఊరుకుంటాం అనుకుంటున్నారా, రజాకర్లను, ఆంధ్ర వాదులను తరిమి తరిమి కొట్టిన చరిత్ర తెలంగాణ వాదులది, తెలంగాణ గడ్డది, దమ్ముంటే వీర్లపల్లి శంకర్ ను ఫోన్లో తిట్టినవాడు రేపు ఉదయం 10 గంటలకు కెసిఆర్ ను కేటీఆర్ ను హరీష్ రావును కవితను, ఇంకా ఎందరైనా వెలమ నాయకులను తీసుకొని షాద్నగర్ చౌరస్తాకు రండి బిడ్డ మేము ఇక్కడే ఉంటామని మీడియా సమావేశంలో బీసీ సేన నాయకులు తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. గత రెండు మూడు రోజులుగా తెలంగాణ రాష్ట్రంలోని హాట్ టాపిక్ గా మారిన వీర్లపల్లి శంకర్ వెలమల వ్యవహారం ఆయన తన మాటలు ఉపసంహరించుకున్నప్పటికిని వెలమ నాయకులు ఆయన పీఏ కి ఫోన్ చేసి వీర్లపల్లి శంకర్ ను దుర్భాషలాడడం పట్ల తీవ్ర మనోవేదనకు గురైన బీసీ లందరూ ఈరోజు ఆదివారం దేవి గ్రాండ్ రెస్టారెంట్లో మీడియా సమావేశం నిర్వహించారు. మీడియా సమావేశంలో నాయకులు మాట్లాడుతూ దేశం మొత్తంలో 60 శాతం ఉన్న బీసీలు స్వాతంత్ర పోరాటంలో పాల్గొని స్వాతంత్రం తీసుకురాలేదా అని ప్రశ్నిస్తూనే, 0.5 శాతం ఉన్న వెలమలు గత పది సంవత్సరాల కాలంలో, మీ వెలమ కులస్తులైన కల్వకుంట్ల కుటుంబం చేసిన అరాచకాలు దోపిడీలు దౌర్జన్యాలు, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాల హక్కులను కాలరాసిన విధానాలు మీకు కాన రాలేదా, వీర్లపల్లి శంకర్ తన వీడియో ప్రసంగంలో కల్వకుంట్ల కుటుంబాన్ని సంబోధించి తిడితే దాని సాకుగా పెట్టుకుని పెద్ద రాద్ధాంతం చేస్తున్నారు, ఇది జరిగి ఆయన తన మాటలను ఉపసంపరించుకున్నప్పటికిని ఆయనను ఫోన్లలో తిడుతున్నారు, కొడకా మీకు దమ్ముంటే, మీ వెలమ నాయకులందరని తీసుకొని రేపు షాద్నగర్ చౌరస్తా కు రండి, అక్కడ వీర్లపల్లి శంకర్ వెంట మొత్తం బిసి సేన ఉంటుంది చూసుకుందాం అన్నారు. గత పది ఏళ్ల కాలంలో ఏ కులాలను ఎదగనీయకుండా ముదిరాజులకు చేపలు, గొల్ల కులానికి గొర్లు, గౌడ కులుస్తులకు తాటి చెట్లు ఇచ్చినప్పుడు మా మనోభావాలు దెబ్బ తినలేదా? అప్పుడు మాకు ఏమైనా మీరు క్షమాపణలు చెప్పారా, కేటీఆర్ హరీష్ రావులు పోలీసులను దుర్భాషలాడినప్పుడు మీరంతా ఎక్కడున్నారు అప్పుడే ఏమైనా కేటిఆర్ హరీష్ రావు లతో క్షమాపణలు చెప్పించారా? మీ కల్వకుంట్ల కుటుంబం పది సంవత్సరాలు బడుగు బలహీన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల మీద అణిచివేత ధోరణి ప్రదర్శించినప్పుడు, ఏ కులం వాళ్లకి ఆ కులం కులవృత్తులు ఆపాదించినప్పుడు, మీ వెలమలకు ఇవన్నీ గుర్తు రాలేదా అని ప్రశ్నించారు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాల్లో ఎవరు కూడా ఇంజనీర్లుగా డాక్టర్లుగా పోలీసులుగా టీచర్లుగా ప్రభుత్వ ఉద్యోగాలలోకి రాకుండా కేవలం కులవృత్తులు చేసుకుని బతుకు మన్నప్పుడు మా మనోభావాలు దెబ్బ తినలేదా? అని ప్రశ్నించారు. కల్వకుంట్ల కుటుంబం పది సంవత్సరాలు బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలపై చేసిన దౌర్జన్యాలకు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరి కాళ్లు మొక్కి క్షమాపణలు చెప్పాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ, పసుల ప్రశాంత్ ముదిరాజ్, నియోజకవర్గ బీసీ సేన అధ్యక్షుడు నరేష్, ఫరూక్నగర్ మండల అధ్యక్షుడు మల్లేష్, నందిగామ కృష్ణ తో పలువురు బిసి సేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# యువజన కాంగ్రెస్ నాయకులు ఆత్మీళన సమ్మేళనం

**తిమ్మాపూర్ తెలంగాణవీణ**

మానకొండూర్ నియోజకవర్గం తిమ్మాపూర్ మండలం అల్గునూరు లోని ప్రైవేటు హోటల్ లో యువజన కాంగ్రెస్ అత్మీళన సమ్మేళనం యువజన కాంగ్రెస్ మానకొండూర్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు తొర్తి అరవింద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తుంకుంట ఆంక్ష రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం వాసు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తమ వంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు. అలాగే ఇటీవల గెలుపొందిన నాయకులకు పలు సూచనలు సలహాలు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీలో అమలు చేస్తుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత విద్యుత్తు, రుణమాఫీ , చేశామని గుర్తు చేశారు. అంతకుముందు వివిధ విభాగాల్లో గెలుపొందిన యువజన కాంగ్రెస్ నాయకులకు శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మానకొండూరు,కరీంనగర్, చొప్పదండి, హుజురాబాద్ నియోజకవర్గ యువజన నాయకులు పాల్గొన్నారు.



# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న - ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

**ఐదు కోట్ల 74 లక్షల తో జకినాలపల్లి తుర్క చెరువుకు శంకుస్థాపన**

**ఊర్కొండ డిసెంబర్ 08 (తెలంగాణవీణ)**

ఊర్కొండ మండలంలోని జకినాలపల్లిలో తుర్కచెరువుపై 5 కోట్ల 74 లక్షలతో నిర్మిస్తున్న ఆయకట్ట నిర్మాణానికి 12 లక్షలతో వేస్తున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎలక్షన్లో ఇచ్చిన మాట ప్రకారం జకినాలపల్లి గ్రామంలోని తుర్కచెరువుకి 5 కోట్ల 74 లక్షలతో ఆయకట్ట నిర్మాణానికి నిధులు మంజూరు చేయించానని అన్నారు. అలాగే సీసీ రోడ్డు పనులకు 17.8 లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. అలాగే గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు త్వరలోనే 20 లక్షల నిధులు మంజూరు చేసి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత కరెంటు మండలంలోని లబ్ధిదారులకు జూన్ నుండి నవంబర్ వరకు 4732 మంది మొత్తంగా 39 లక్షలు బిల్లును ప్రభుత్వం చెల్లించిందని చెప్పారు. జడ్చర్ల నియోజకవర్గంలో జూన్ నుంచి నవంబర్ వరకు 200 ఉచిత యూనిట్ల కరెంటు ఇప్పటివరకు 54,328 మంది లబ్ధిదారుల మొత్తంగా 8.65 కోట్ల బిల్లును ప్రభుత్వం చెల్లించిందని గుర్తు చేశారు. రైతు రుణమాఫీ జడ్చర్ల నియోజకవర్గంలోని 31,544 మందికి మొత్తంగా 259 కోట్ల రుణమాఫీ జరిగిందన్నారు. గత ప్రభుత్వ పాలనలో మాజీ ఎమ్మెల్యే మొత్తంగా రోడ్ల నిమిత్తం పదేళ్లలో 93 కోట్లు తీసుకొస్తే, నేను మొదటి సంవత్సరంలోనే 153 కోట్లు తీసుకొచ్చానని తెలిపారు. ఈ విధంగా వెంందటి







సంవత్సరంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి , మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి బంగారమ్మ శంకర్,మాజీ ఉపసర్పంచ్ లు కృష్ణారెడ్డి, చంద్రయ్య, గుండ్లపల్లి వెంకటయ్య,రమేష్ గౌడ్, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్ట లో భారతీయ మగ్దుమ్ సంఘం జెండా ఎగురవేత

**కుత్బుల్లాపూర్ తెలంగాణవీణ**

భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట లో హైద్రాబాద్ ఇంటిగ్రేటెడ్ ఎంఎస్ డబ్లు లిమిటెడ్ లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు.సిఐటియు వాళ్లు కార్మికులను ఎంత అన్యాయం చేశారో ప్రసిడెంట్ రాము కార్మికులకు వివరించారు. వేతన ఒప్పందం చేయకుండా కాలయాపన చేస్తూ యాజమాన్యం తో కలసి కార్మికులను అన్యాయం చేస్తూ తిరిగి బిఎంఎస్ యూనియన్ నాయకులను కార్యకర్తలను బదునామ్ చెస్తూ కాలం గడుపుతున్న సిఐటియు ను తరిమి కొట్టాలని బిఎంఎస్ పిలుపు ఇచ్చారు. రాబోవుకాలంలో ఎన్నికలు వస్తాయి కాబట్టి భారీ సంఖ్యలో బిఎంఎస్ మెంబర్ షిప్ చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ టి.రాము, బిఎంఎస్ సీనియర్ నాయకులు టీ. జయేందర్ , యూనియన్ జనరల్ సెక్రెటరీ ఎ .మహిపాల్ రెడ్డి , వైస్ ప్రెసిడెంట్ , ఇంద్రాల మహేష్ , వైస్ ప్రెసిడెంట్ పి .అంజయ్య , బిఎంఎస్ కమిటీ మెంబర్స్ కార్యకర్తలు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.



# బయ్యారం మండలము లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**బయ్యారం, తెలంగాణవీణ**

బయ్యారం మండలంలోని పలు గ్రామపంచాయతీలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఇల్లందు శాసనసభ్యులు గౌరవ శ్రీ కోరం కనకయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ మన కాంగ్రెస్ పార్టీ అధికారములోకి వచ్చినాక దాదాపు అన్ని బజార్లలో సి సి రోడ్స్ వేయించటం జరిగిందని గత పదేండ్లలో చేయని పనులన్నీ ఈ ఐదేండ్ల కాలములో జరుగుతాయని అన్నారు. ఈ రోజు ఏజెన్సీ ప్రాంతంలో సుడిగాలి పర్యటన చేశారు ఈ సందర్భంగా పలు గ్రామాల్లో ఆదివాసి గిరిజహిళలు కాంగ్రెస్ నాయకులు మేళ మేళాలతో పూల మాలలతో ఎమ్మెల్యే ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బయ్యారం మండల నాయకులు సనప సోమేశ్ పోలె బోయిన వెంకటేశ్వర్లు పర్శిక రాజు పూసం రమేష్ కారం భాస్కర్ చింత ప్రసాద్, సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, వెంకటపతి,రాకేష్, వెంకటేశ్వర్లు మరియు మండల అధికారులు కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు అందరూ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

